దేశం గర్వించదగ్గ దిగ్గజం బాబా సాహెబ్ అంబేద్కర్

● మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి

సూర్యాపేట టౌన్, ఏప్రిల్ 14 : ప్రపంచ దేశాలకు ఆదర్శంగా భారత దేశానికి రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ దేశం గర్వించదగ్గ దిగ్గజాలలో ఒకరని, ఆయన ఆలోచనలను అమలు చేయడమే మనం ఆయనకు ఇచ్చే అసలైన నివాళి అని మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యుడు గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. నవ భారత నిర్మాత, భారతరత్న బీఆర్ అంబేద్కర్ 134వ జయంతి మహోత్సవ వేడుకలు సూర్యాపేటలో వైభవంగా జరిగాయి. ఖమ్మం క్రాస్‌రోడ్, రైతు బజార్‌లో గల అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి మాట్లాడారు. జ్ఞానానికి, మేధస్సుకు సింబల్ అంబేద్కర్ అని ఆయన కొనియాడారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగమే దేశానికి శ్రీరామ రక్ష అన్నారు. విద్యను హక్కుగా పొందుపర్చి దేశానికి వెలుగులు ఇచ్చిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. ఆర్థిక, సామాజిక సమానత్వం కోసం ఆయన కట్టుబడి ఉన్న తీరు ప్రజాస్వామ్యానికి వెన్నుముఖగా నిలుస్తుందన్నారు. అలాగే ఖమ్మం క్రాస్‌రోడ్‌లోని అంబేద్కర్ విగ్రహానికి కలెక్టర్ ఎస్. వెంకట్రావ్, మాజీ ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి కె.లత, మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డితో పాటు అధికారులు, ఎమ్మార్పీఎస్ నాయకులు, ప్రజా సంఘాల నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆర్డీఓ వేణు మాధవరావు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, జడ్పీటీసీ జీడి భిక్షం, మున్సిపల్ కమిషనర్ బి. శ్రీనివాస్, మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

పీపుల్స్ ఎడ్యూకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో..

బొడ్రాయిబజార్ : అంబేద్కర్ ఆలోచన విధానంతో సమాజంలో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. బి.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా పీపుల్స్ ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో స్థానిక రైతు బజార్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన అంబేద్కర్ జయంతి వేడుకలో ఆయన పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించి మాట్లాడారు. దళిత, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు రాజ్యాంగం కల్పించిన ఫలాలు అందాలని ఆకాంక్షించారు. అనంతరం పబ్లిక్ క్లబ్ ఆడిటోరియంలో కేక్ కట్ చేసి అన్నదానం నిర్వహించడంతో పాటు అంబేద్కర్ జయంతి సందర్భంగా గత 14 రోజులుగా జ్ఞానదీక్ష చేపట్టిన అంబేద్కరిస్టులు తమ దీక్షను విరమించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, జడ్పీటీసీ జీడి భిక్షం, ఎంపీపీ నెమ్మాది భిక్షం, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, అమ్మానాన్న ఫౌండేషన్ చైర్మన్ పెరుమాళ్ల శ్రీనివాస్, మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు తలమల్ల హసేన్, పీపుల్స్ ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షుడు జంగం కరుణాకర్, ఎస్ఎస్‌బి అధ్యక్షుడు అనుములపురి కృష్ణ, బీఆర్ఐ అధ్యక్షుడు గట్టు గోపి, జ్ఞాన దీక్ష చేపట్టిన అంబేద్కరిస్టులు నామ నాగయ్య, కట్ల మురళి, బొప్పని అనీల్, బొప్పని సృజన్, కోడిరెక్కల సుదర్శన్, సుధాకర్, అనుములపురి జానకిరాములు, లింగం రామకృష్ణ, నామ సైదమ్మ, కట్ట సైదులు పాల్గొన్నారు.



సూర్యాపేట టౌన్ : ఖమ్మం క్రాస్‌రోడ్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే గుంటకంట్ల జగదీశ్‌రెడ్డి, మాజీ ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్

అంబేద్కర్ జీవితం నేటి తరానికి ఆదర్శం : ఎమ్మెల్యే మందుల సామేల్

తుంగతుర్తి : దేశంలో ఉన్న బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి రాజ్యాంగంలో రిజర్వేషన్లు కల్పించిన మహనీయుడు, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జీవితం నేటి తరానికి ఆదర్శమని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన అంబేద్కర్ జయంతి వేడుకలకు ఆయన హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సమాజంలోని అన్ని వర్గాల ప్రజల అభివృద్ధే ధ్యేయంగా భారత రాజ్యాంగాన్ని నిర్మించిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు దొంగరి గోవర్ధన్, నాయకులు ఓరుగంటి సత్యానారాయణ, చింతకుంట్ల వెంకన్న, పెద్దబోయిన అజయ్, కొండ రాజు గంగరాజు, జోహర్, శంకర్, సీతయ్య, సైదులు, రవికుమార్, నరేశ్ పాల్గొన్నారు.



తుంగతుర్తి : మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే మందుల సామేల్

సూర్యాపేట సిటీ : జిల్లా పోలీస్ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎస్పీ రాహుల్ హెగ్డే



పాలకవీడు : పాలకవీడులో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఎంపీపీ గోపాల్, పలువురు నాయకులు

నేరేడుచర్ల : స్థానిక సీపీఐ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న వామపక్ష నాయకులు

కోదాడ టౌన్ : పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కోదాడ రూరల్ : తొగర్రాయిలో అంబేద్కర్ జయంతి వేడుకలు

నాగారం : వర్ధమానుకోటలో అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న యువజన సంఘం నాయకులు

అర్వపల్లి : పర్సాయపల్లిలో అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

నూతనకల్ :మండల కేంద్రంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న తానీల్దార్ శ్రీనివాస్‌రావు

సూర్యాపేట రూరల్ : సోలిపేటలో అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎంపీపీ రవీందర్‌రెడ్డి

ఆత్మకూర్.ఎస్ : ముక్కుడుదేవులపల్లిలో ..



హుజూర్‌నగర్ రూరల్ : వేపల సింగారంలో అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు

మఠంపల్లి : యాతవాకిళ్లలో

గరిడేపల్లి : కట్టవారిగూడెంలో అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న గ్రామస్తులు

హుజూర్‌నగర్‌లో అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు

సూర్యాపేట అర్బన్ : అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఆప్ నాయకులు

మేళ్లచెర్వు : అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎస్ఐ పరమేశ్, నాయకులు

చింతలపాలెం : అంబేద్కర్ జయంతి సందర్భంగా దుప్పట్లను పంపిణీ చేస్తున్న ఎస్ఐ సైదిరెడ్డి

కామ్రేడ్ జార్జ్‌రెడ్డికి నివాళి

కోదాడ : కోదాడలో కామ్రేడ్ జాజిరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పిస్తున్న పూర్వ పీడీఎస్‌యూ విద్యార్థులు, పీవైఎల్ నాయకులు

నేరేడుచర్ల, ఏప్రిల్ 14 : మండల కేంద్రంలోని రవన్ననగర్‌లో కామ్రేడ్ జార్జ్‌రెడ్డి 52వ వర్ధంతిని పీవైఎల్ జిల్లా కార్యదర్శి కరుణాకర్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా జార్జ్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి విప్లవ జోహార్లు అర్పించారు. కార్యక్రమంలో దేవయ్య, మాలాం బి, లక్ష్మమ్మ, జయంతు పాల్గొన్నారు.

జార్జిరెడ్డి ఆశయాలతోనే శాస్త్రీయ విద్యా విధానం

కోదాడ : కోదాడలో జార్జిరెడ్డి చిత్రపటానికి పూర్వ పీడీఎస్‌యూ విద్యార్థులు రాపర్తి రామ నర్సయ్య, నారపరాజు హరికిషన్‌రావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ పూర్వ విద్యార్థులు హరికిషన్, మురళి, వి.నరసింహారావు, బసవయ్య, బి.మురళి, అరుణోదయ జిల్లా అధ్యక్షుడు ఉదయగిరి, పీడీఎస్‌యూ జిల్లా ఉపాధ్యక్షుడు సింహాద్రి, పీవైఎల్ జిల్లా కార్యదర్శి రవి పాల్గొన్నారు.

డైట్ బిల్లులు విడుదల చేయకుంటే హాస్టళ్ల నిర్వహణ ఎలా ?

● ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి నాగరాజు

ఎస్ఎఫ్ఐ మహాసభల్లో మాట్లాడుతున్న రాష్ట్ర కార్యదర్శి నాగరాజు

బొడ్రాయిబజార్, ఏప్రిల్ 14 : ప్రభుత్వం డైట్ బిల్లులు ఇవ్వకుంటే సంక్షేమ వసతి గృహాలను ఎలా నిర్వహించాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి టి.నాగరాజు, మాజీ రాష్ట్ర నాయకుడు మల్లు నాగార్జున్‌రెడ్డి ప్రశ్నించారు. ఆదివారం పట్టణంలోని మల్లు స్వరాజ్యం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఎస్ఎఫ్ఐ జిల్లా 3వ మహాసభలో వారు మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా డైట్ బిల్లులు సకాలంలో ఇవ్వని కారణంగా సంక్షేమ వసతి గృహాల్లో చదివే విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించడానికి వసతి గృహ అధికారుల వద్ద డబ్బులు లేని కారణంగా రెగ్యులర్ మెను ఇంప్లిమెంట్ చేయడానికి ఆటంకాలు ఏర్పడుతున్నాయన్నారు. రూ.7 వేల కోట్లకు పైగా స్కాలర్‌షిప్, ఫీజు రియింబర్స్‌మెంట్ బకాయిలు ఉన్నాయని విద్యా సంవత్సరం పూర్తి కావస్తుందని ఇప్పటికే ట్యూషన్ ఫీజులు చెల్లించని కారణంగా ప్రైవేట్ యాజమాన్యాలు విద్యార్థులపై తీవ్ర ఒత్తిడి తెస్తున్నట్లు చెప్పారు. అంతకు ముందు జిల్లా అధ్యక్షుడు బానోతు వినోద్ కుమార్ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ధనియాకుల శ్రీకాంత్‌వర్మ, పీఎన్ఎం జిల్లా కార్యదర్శి వేల్పుల వెంకన్న, జిల్లా మాజీ అధ్యక్షుడు సానబోయిన ఉపేందర్, అక్కినపల్లి వినయ్, తాళ్ల వినయ్, విష్ణు, అభి, జశ్వంత్, సుమన్, సంఘవి, మనీషా, సాయి, తన్వేశ్, అనీల్ పాల్గొన్నారు.

క్రికెట్ విజేతలకు బహుమతులు

రాఘవపురం గ్రామంలో బెట్టెతండా మోతీలాల్ యువసేన జట్టుకు బహుమతి అందజేస్తున్న ఎంపీపీ గోపాల్

పాలకవీడు, ఏప్రిల్ 14 : మండలంలోని రాఘవపురం గ్రామంలో నిర్వహించిన ఉమ్మడి నల్లగొండ జిల్లాస్థాయి క్రికెట్ పోటీల విజేతలకు ఆదివారం ఎంపీపీ భూక్యా గోపాల్ బహుమతులు అందజేశారు. ప్రథమ బహుమతి సాధించిన బెట్టెతండా మోతీలాల్ యువసేన జట్టుకు రూ.15,116 అందజేశారు. కార్యక్రమంలో నాయకులు నరసింహారావు, నిర్వాహకులు, క్రీడాకారులు రాజా, నవీన్ పాల్గొన్నారు.

సూర్య దేవాలయంలో మహా సౌరహోమం

అర్వపల్లి, ఏప్రిల్ 14 : మండలంలోని తిమ్మాపురం అఖండ జ్యోతి స్వరూప సూర్య నారాయణస్వామి క్షేత్రంలో ఆదివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారుజామున ఉషా పద్మిని ఛాయా సమేత సూర్యనారాయణస్వామికి అలంకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. మధ్యాహ్నం యజ్ఞశాలలో మహా సౌరహోమం జరిపించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని క్షేత్ర ఆవరణలోని రామకోటి స్థూపాలను దర్శించుకున్నారు. భక్తులకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో క్షేత్ర వ్యవస్థాపకుడు, పౌర ఆరాధకుడు కాకులారపు జనార్దన్‌రెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

గంగ దేవమ్మ విగ్రహ ప్రతిష్ఠాపనలో పాల్గొన్న యాదవులు

నాగారం బంగ్లాలో గంగా దేవమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన

నాగారం, ఏప్రిల్ 14 : యాదవుల కుల దైవం గంగా దేవమ్మ విగ్రహ ప్రతిష్ఠాపనను మండలంలోని నాగారం బంగ్లా గ్రామంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. శ్రీకృష్ణ యాదవ సంఘం ఆధ్వర్యంలో నూతన దేవాలయం నిర్మించి అర్చకులు కాశీ లక్ష్మణ శర్మ, వేణు శాస్త్రీ, దుర్గాప్రసాద్‌శర్మ ఆధ్వర్యంలో విగ్రహ ప్రతిష్ఠాపన, హోమం, పుర్ణాహుతి, పోతురాజు ప్రతిష్ఠాపన, దిష్టిపూజ కార్యక్రమాలను అంగరంగ వైభవంగా మంగళ హారతులు, డప్పు వాయిద్యాల మధ్య చేపట్టారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. గ్రామాల్లోని యాదవ కులస్తులు పాల్గొన్నారు.

మట్టపల్లి గోశాలకు వరి గడ్డి అందజేత

గరిడేపల్లి, ఏప్రిల్ 14 : మండల కేంద్రానికి చెందిన బొంత పుల్లారెడ్డి, వెంకటమ్మ దంపతులు మట్టపల్లిలోని లక్ష్మీనర్సింహ స్వామి దేవాలయ గోశాలకు సొంత ఖర్చులతో ట్రాక్టర్ ట్రక్కు వరిగడ్డిని ఉచితంగా ఆదివారం అందజేశారు. కార్యక్రమంలో కుంభం వీరాస్వామి, గ్రామ పురోహితుడు కృష్ణశాస్త్రి, రావుల ముత్యాలు, సైదులు, చామకూరి నాగయ్య, వీరాస్వామి పాల్గొన్నారు.

గరిడేపల్లి నుంచి మట్టపల్లి గోశాలకు పశుగ్రాసం తరలిస్తున్న దాత

నాలుగు ఇసుక ట్రాక్టర్లు సీజ్

నేరేడుచర్ల, ఏప్రిల్ 14 : మండలంలోని దాసారం నుంచి అక్రమంగా ఇసుకను రవాణా చేస్తున్న నాలుగు ట్రాక్టర్లను ఆదివారం సీజ్ చేసినట్లు ఎస్ఐ రవీందర్‌నాయక్ తెలిపారు. అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు.

ట్రస్మా జిల్లా అధ్యక్షుడిగా కిరణ్‌కుమార్ ఎన్నిక

కోదాడ రూరల్, ఏప్రిల్ 14 : జిల్లా కేంద్రంలోని అంజలి స్కూల్‌లో ఆదివారం నిర్వహించిన జిల్లా ఎలక్షన్స్‌లో టీ.ఆర్.ఎస్.ఎం.ఏ (ట్రస్మా) జిల్లా అధ్యక్షుడిగా కోదాడ పట్టణానికి చెందిన మాస్టర్ మైండ్ స్కూల్ కరస్పాండెంట్ పి.కిరణ్‌కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.మధుసూధన్ రావు, ప్రధాన కార్యదర్శి రమేశ్, జిల్లా నాయకులు, కరస్పాంటెంట్లు పాల్గొన్నారు.

కిరణ్‌కుమార్‌ను సన్మానిస్తున్న రాష్ట్ర నాయకులు

నాణ్యమైన ధాన్యాన్ని తీసుకురావాలి

● ఏఈఓ జానయ్య

నూతనకల్, ఏప్రిల్ 14 : రైతులు నాణ్యమైన ధాన్యాన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకవచ్చి ప్రభుత్వ మద్ధతు ధర పొందాలని ఏఈఓ జానయ్య అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించి మాట్లాడారు. రైతులు ధాన్యం తేమ 17 శాతం మించకుండా ఆరబెట్టాలని, మట్టిపెళ్లలు, తాలు లేకుండా నాణ్యమైన ధాన్యాన్ని తీసుకవస్తే త్వరితగతిన మాయిచర్ వచ్చి కాంటాలు అవుతాయని తెలిపారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు రైతులకు అసౌకర్యాలు కలుగకుండా జాగ్రత్త వహించాలని పేర్కొన్నారు.

17న మిర్యాలలో సీతారామచంద్రస్వామి కల్యాణం

నూతనకల్, ఏప్రిల్ 14 : మండల పరిధిలోని మిర్యాల గ్రామంలో ఈ నెల 17న జరుగనున్న సీతారామచంద్రస్వామి కల్యాణానికి రావాల్సిందిగా కోరుతూ ఎమ్మెల్యే మందుల సామేల్‌ను దేవాలయ కమిటీ చైర్మన్ గోరుగంటి రామచంద్రరావు ఆహ్వానించారు. ఆదివారం తిరుమలగిరి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే నివాసంలో కల్యాణ మహోత్సవ కరపత్రాన్ని అందజేసి ఆహ్వానించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మెంచు చక్రయ్య, నాయకులు దరిపెల్లి వీరన్న, అనంతుల శ్రీనివాస్, ఇరుగు కిరణ్, కాస శంకర్, నరేశ్ పాల్గొన్నారు.

'మూగ' వేదన

● మూడు రోజులుగా కాల్వలోనే

మేళ్లచెర్వు, ఏప్రిల్ 14 : మేళ్లచెర్వు నుంచి ఎర్రగట్టుతండా వెళ్లే దారిలో ఉన్న ఎన్ఎస్‌పీ కాల్వలోని కొద్దిపాటి నీటిని తాగేందుకు బర్రెలు మూడు రోజుల క్రితం కాల్వలోకి దిగాయి. కాల్వకు ఇరువైపులా లైనింగ్ చేసి ఉండడంతో పైకి వచ్చే అవకాశం లేక దిక్కుతోచక అక్కడే ఉంటున్నట్లు స్థానికులు తెలిపారు. వాటిని పైకి తెచ్చేందుకు ప్రయత్నించినా వీలుకాలేదు. వెంటనే స్పందించి వాటిని కాపాడాలని యజమానులు కోరుతున్నారు.

ఎన్ఎస్‌పీ కాల్వలో మూగ జీవాలు

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

పాలకవీడు, ఏప్రిల్ 14 : మండలంలోని గుడుగుంట్లపాలెం గ్రామ శివారులో సాయిబాబా గుడి సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో యల్లాపురం గ్రామానికి చెందిన తీగల వెంకటరమణారెడ్డి (55) మృతి చెందినట్లు ఎస్ఐ లక్ష్మీనర్సయ్య ఆదివారం తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం.. యల్లాపురం గ్రామానికి చెందిన తీగల వెంకటరమణారెడ్డి నేరేడుచర్లలో నివాసం ఉంటున్నారు. ఆదివారం ఉదయం తన స్వగ్రామం యల్లాపురం గ్రామానికి వచ్చి తిరిగి నేరేడుచర్లకు బైక్‌పై వెళ్తుండగా గుడుగుంట్లపాలెం గ్రామ శివారులో సాయిబాబా గుడి సమీపంలో మూలమలుపు వద్ద బైక్ అదుపుతప్పడంతో పక్కనే ఉన్న ఎన్ఎస్‌పీ ఆర్-9 కాల్వలో పడిపోయాడు. తీవ్ర గాయాలు కావడంతో అక్కడిక్కడే మృతి చెందినట్లు తెలిపారు. వెంకటరమణారెడ్డికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోస్టుమార్టం కోసం మృతదేహాన్ని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు.